News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :271 | ఖమ్మం | మంగళవారం నవంబర్ 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అందెశ్రీ ఇకలేరు



- వేకువజామున అస్వస్థతతో మృతి
- ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రముఖుల దిగ్భ్రాంతి
- ఘట్‌కేసర్‌లో నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

యువతను ఉర్రూతలూగించిన ఉద్యమ గొంతుక మూగబోయింది. పల్లె పదం విశ్రమించింది. పామరుడి పదమే ఉద్యమ గీతికై, అందరి నోట పాటైన కవిరేడు దివికేగారు. 'జయ జయహే తెలంగాణ... జననీ జయ కేతనం...' అంటూ రాష్ట్రానికి అధికారిక గీతం అందించిన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఇకలేరు. బడుగుజీవుల వేదనాభరిత జీవిత గాథలను ఎలుగెత్తి చాటిన ఆయన గొంతు మూగబోయింది. సామాజిక దురాచారాలపై అక్షరాలను సంధించడానికి బడికే వెళ్లనవసరం లేదని చాటిచెప్పిన ఆయన... ఆకస్మికంగా ఈ లోకాన్ని వదిలివెళ్లారు. హైదరాబాద్ లాలాగూడలో నివసిస్తున్న అందెశ్రీ మరణ వార్త రాష్ట్రాన్ని విషాదంలో నింపింది. ఆయన సోమవారం ఉదయం 6.20 గంటలకు బాత్రూం బయట కింద పడి ఉండడాన్ని కుటుంబసభ్యులు గుర్తించి... వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఉదయం 7.20కి వైద్యులు పరీక్షించి తుదిశ్వాస విడిచినట్లు ధ్రువీకరించారు. ఆసుపత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. అందెశ్రీ శరీరమంతా బిగుసుకుపోయి ఉందని, గుండెపోటుతో మరణించి ఉంటారని తెలిపారు.

వివరాలు 2లో..



# ఢిల్లీలో భారీ పేలుడు
## 9 మంది మృతి..

- ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద కారులో విస్ఫోటం
- 9 మంది మృతి.. పలు వాహనాలు దగ్ధం
- 20 మందికి గాయాలు
- ఘటనాస్థలిలో భయానక వాతావరణం
- ఉలిక్కిపడ్డ దేశ రాజధాని
- రంగంలోకి ఎన్ఐఏ, ఫోరెన్సిక్ దళాలు
- పరిస్థితిపై మోదీ, అమిత్ షా సమీక్ష
- పలు నగరాల్లో రెడ్ అలర్ట్

### సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
ఢిల్లీలో సోమవారం చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమానుష ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఢిల్లీ: చాలా ఏళ్లుగా పేలుడు ఘటనలు లేకుండా ప్రశాంతంగా ఉన్న దేశంలో ఒక్కసారిగా కలకలం. దేశ రాజధాని నడిబొడ్డున.. నిత్యం రద్దీగా ఉండే చారిత్రక ఎర్రకోటకు అతి సమీపంలో సోమవారం సాయంత్రం ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. దాని ధాటికి అనేక వాహనాలు బుగ్గిఅయ్యాయి. 9 నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. మరో 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఈ ఘటనతో దేశమంతటా రెడ్ అలర్ట్ ప్రకటించారు. పలు నగరాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. పేలుడుపై ప్రధాని నరేంద్రమోదీ ఉన్నతస్థాయిలో సమీక్షించారు. కారు యజమానిని కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు. లాల్‌ఖిలా మెట్రోస్టేషన్‌కు చేరువగా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారు నుంచి పేలుడు సంభవించినట్లు గుర్తించారు. క్షతగాత్రులకు ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పేలుడులో ఉగ్రవాదుల పాత్ర, కుట్రకోణం వంటివి ఉన్నాయేమో తెలుసుకునేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఫోరెన్సిక్ విభాగాలు, క్లూస్ బృందాలు రంగంలో దిగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి, పరిస్థితిని సమీక్షించారు. దేశంలో భారీ ఉగ్రకుట్రను భద్రతాబలగాలు భగ్నం చేసి, పెద్దఎత్తున మందుగుండును స్వాధీనం చేసుకున్న కొన్ని గంటల్లోనే ఈ పేలుడు ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఉగ్రనెట్‌వర్క్‌కు, తాజా పేలుడుకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా..! అన్న కోణంలోనూ దర్యాప్తుచేస్తున్నారు.

వివరాలు 2లో..

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన దిగ్భ్రాంతిని కలిగించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సోమవారం ఎక్స్ వేదికగా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రచారం కోసం సుప్రీం కోర్టు కు రావొద్దు..
### కొనసాగుతున్న కేఏ పాల్ కి అత్యున్నత న్యాయస్థానం చివాట్లు!




ఢిల్లీ, నవంబర్ 10: ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మీద దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీడియాలో ప్రచారం కోసం పిటిషన్లు దాఖలు చేస్తున్నారని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. దీంతో మరో మారు కేఏ పాల్ కు సుప్రీం కోర్టులో చుక్కెదురైనట్లైంది. ఇక, కేసు వివరాల్లోకి వెళ్తే, ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణాలను పీపీపీ మోడ్

వివరాలు 2లో..

## ఎన్నికల సమయాల్లో నిబంధనల ప్రకారమే కేసుల నమోదు

- మార్గదర్శకాలు జారీ చేయాలంటూ డీజీపీకి హైకోర్టు ఆదేశం
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిపై కేసు కొట్టివేత
- సెక్షన్ 188 కింద పైలట్ రోహిత్‌రెడ్డిపై నమోదైన కేసునూ కొట్టివేసిన న్యాయమూర్తి



ఎన్నికల సమయంలో అధికారుల ఆదేశాలను అమలుచేయలేదన్న కారణంతో కేసులు నమోదుచేసే ముందు సుప్రీంకోర్టు, మద్రాసు హైకోర్టులు జారీచేసిన మార్గదర్శకాలను పాటించాల్సిన అవసరం ఉందని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు మార్గదర్శకాలను రూపొందించి.. అమలుచేసేలా చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి ఆదేశాలు జారీచేసింది.

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్
- పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్
- డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేస్తామన్న కర్ణన్




వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- పంట ఉత్పత్తులు నష్టపోకుండా అప్రమత్తం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- 4 వారాల్లో 80 లక్షల టన్నుల లక్ష్యానికి చేరాలని ఆదేశాలు

తెలంగాణలో వరిధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు పంట ఉత్పత్తుల కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

వివరాలు 2లో..

## రాష్ట్రం లోని ప్రతి స్కూల్లో ఇక పై వందేమాతరం పాడాల్సిందే.!



ఉత్తర్ ప్రదేశ్: ఉత్తర్ ప్రదేశ్ లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రం లోని అన్ని విద్యాసంస్థల్లో ఇక మీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్ పూర్ లో ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా పిల్లలకు చిన్ననాటి నుంచే దేశ భక్తి తో పాటు జాతీయ గేయం పై గౌరవభావం వంటివి

వివరాలు 2లో..

# రెండో విడతకు రంగం సిద్ధం

- బిహార్‌లో నేడే పోలింగ్
- ఓటేయనున్న 3.7 కోట్ల మంది ఓటర్లు
- తేలనున్న 1,302 మంది అభ్యర్థుల భవితవ్యం

పట్నా: బిహార్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మంగళవారం జరగనుంది. 20 జిల్లాల్లోని 122 సీట్లలో 3,70,13,556 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1,95,44,041 మంది పురుషులు, 1,74,68,572 మంది మహిళలున్నారు. దాదాపు 4 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించనున్నారు. మొత్తం ఓటర్లలో 30 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న వారు 2.28 కోట్ల మంది



వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ లో గెలుస్తున్నాం.. మెజార్టీపైనే దృష్టి పెట్టండి



- మంత్రులంతా అందుబాటులో ఉండాలి
- పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలె
- ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలి
- కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు బూత్ స్థాయిలో మానిటరింగ్ చేయండి
- మంత్రులు, ముఖ్యనేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- పోల్ మేనేజ్ మెంట్ పై రెండున్నర గంటల పాటు మీటింగ్

వివరాలు 2లో..

# ప్రజల ఆస్తి వివాదాల్లో తలదూరుస్తున్న ఎమ్మెల్యేలు



- వారు రాజీ పడతామన్నా.. వీరు ససేమిరా అంటున్నారు
- ఒక ఎమ్మెల్యే విషయం తెలిసి.. గట్టిగా హెచ్చరించా
- ఏ పార్టీ ఎమ్మెల్యేలైనా తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించండి
- మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రిని కోరిన పవన్ కల్యాణ్
- తప్పు చేస్తున్న ఎమ్మెల్యేల్ని ఇన్‌ఛార్జి మంత్రులు దారిలో పెట్టాలన్న సీఎం

: కొందరు ఎమ్మెల్యేలు ప్రజల వ్యక్తిగత, ఆస్తి వివాదాల్లో తలదూరుస్తున్నారని, బెదిరిస్తున్నారని, తప్పులు చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించారు. ఏదైనా వివాదంలో ఇరుపక్షాలు రాజీకి సిద్ధమైనా.. ఎమ్మెల్యేలు వారిని రాజీ

వివరాలు 2లో..

# ఢిల్లీలో భారీ పేలుడు

**క్షణాల్లో ఇతర వాహనాలకు మంటలు**

ఎర్రకోట గేట్ నంబర్ వన్ మెట్రో స్టేషన్ వద్ద సాయంత్రం 6.52 గంటలకు జరిగిన పేలుడు తర్వాత క్షణాల్లో ఇతర వాహనాలకు మంటలు అంటుకున్నాయి. పలు కార్లు, ఆటోలు, బైక్‌లు కాలిబూడిదయ్యాయి. ఆ వాహనాల్లో ఎవరైనా చిక్కుకున్నారా అనేది తెలియాల్సి ఉంది. అధికారులు ఎర్రకోట సమీపంలో అత్యంత అప్రమత్తత (హైఅలర్ట్) ప్రకటించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళాలు అక్కడకు చేరుకున్నాయి. 10 అగ్నిమాపక శకటాలతో ప్రయత్నించి రాత్రి 7.29 గంటలకు మంటలను అదుపులోకి తీసుకురాగలిగారు. అప్పటికే పలు వాహనాలు నామరూపాల్లేకుండా కాలిపోయాయి. కొన్ని మృతదేహాలు ఛిద్రమైపోయి అక్కడంతా భీతావహ, హృదయవిదారక వాతావరణం నెలకొంది. ఇది ప్రమాదమా, ఉద్దేశపూర్వక విద్రోహ చర్యా అనే వివరాలు తెలియాల్సి ఉంది. భారీ శబ్దాలతో భయాందోళనకు గురయ్యామని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఘటనాస్థలికి 800 మీటర్ల దూరంలో ఉన్న తన దుకాణం కూడా అదిరిందని చాందినీ చౌక్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు సంజయ్ భార్గవ్ తెలిపారు.

**రిమోట్‌తో పేల్చారా?**

పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఆరు కార్లు, రెండు ఈ–రిక్షాలు, ఒక ఆటో కాలిపోయాయి. కొన్నిమీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోవడం ఈ పేలుడు తీవ్రతను చాటుతోంది. కొన్ని కి.మీ. దూరంలో ఉన్న ఐటీవో వరకు శబ్దం వినిపించింది. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాద తీవ్రత కొంత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. పార్కింగ్ ప్రదేశంలో నిలిపిఉంచిన కారులో పేలుడు జరిగినట్లు తొలుత వార్తలు వెలువడ్డాయి. తర్వాత హ్యుందాయ్ ఐ20 కారు దీనికి కారణమని తేలింది. దానిలో ముగ్గురు ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఎర్రకోట సమీపంలో సిగ్నల్ వద్ద కారు ఆగుతుండగానే పేలుడు సంభవించిందని అమిత్ షా, దిల్లీ నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడిన వారి శరీరంలో ఎక్కడా లోహపు తునకలు గానీ, గాయాలు గానీ కనిపించలేదని, పేలుళ్లలో ఇది అసాధారణమని మరో సీనియర్ అధికారి విశ్లేషించారు. మేకులు, రసాయనాలు, తీగలు వంటి అనుమానిత వస్తువులేమీ కనిపించలేదని, ఎలాంటి గొయ్యి ఏర్పడలేదని చెప్పారు. మహ్మద్ సల్మాన్ పేరిట ఈ కారు హరియాణాలో నమోదైందని తెలిపారు. ఆ వ్యక్తిని గురుగ్రాంలో అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఆగ్నేయ దిల్లీలోని ఓఖ్లాలో ఓ వ్యక్తికి తాను ఆ కారు విక్రయించానని, ఆ తర్వాత అంబాలాలోని మరోవ్యక్తి దానిని కొనుక్కొన్నట్లు సల్మాన్ చెప్పారని తెలుస్తోంది.

**అమిత్‌షాతో మాట్లాడిన మోదీ**

పరిస్థితిని ప్రధాని మోదీ సమీక్షించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో, అధికారులతో ఆయన మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. దిల్లీ పోలీసు విభాగాధిపతితో, నిఘా మండలి డైరెక్టర్‌తో అమిత్‌షా మాట్లాడారు. ఘటనాస్థలికి వెళ్లడంతో పాటు ఆసుపత్రిలో క్షతగాత్రుల్ని పరామర్శించారు. ఏ అవకాశాలనూ తోసిపుచ్చకుండా ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని, వాస్తవాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఇది ఉగ్రదాడి కిందికి వస్తుందా లేదా అనేది వెంటనే చెప్పలేమన్నారు. దర్యాప్తులో సహకరించి, ఆధారాలు సేకరించడానికి నిపుణుల బృందాలను ఘటనాస్థలి వద్దకు పంపాలని ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ అధిపతులను ఆయన ఆదేశించారు. వీరంతా నిపుణులతో అక్కడకు చేరుకున్నారు. సీసీటీవీల్లో నమోదైన దృశ్యాలను, మొబైల్ టవర్ల నుంచి డేటాను, అనుమానిత ఉగ్రవాదుల వివరాలను సేకరించి విశ్లేషిస్తున్నారు. చాందినీచౌక్ మార్కెట్టును మంగళవారం మూసివేయనున్నారు. అటు ముంబయిలో భారీగా తనిఖీలు చేపట్టారు. కీలకమైన ప్రాంతాల్లో భద్రత పెంచారు.

**హృదయ విదారకం: కేటీఆర్**

అమాయక ప్రజలు పలువురు మరణించారనే వార్త హృదయ విదారకమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. 'బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

**దిల్లీ పేలుడు ఉగ్రదాడైతే.. బాధ్యులపై కఠిన చర్యలు: పవన్‌కల్యాణ్**

దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనలో పలువురు సామాన్యులు మృతి చెందడం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'దేశ ఐక్యతను, శాంతిని భంగపరిచేందుకే ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడుతున్నారు. ఇది ఉగ్రదాడి అని నిర్ధారణైతే ప్రధాని మోదీ నాయకత్వంలో దోషులకు కఠిన శిక్షలు తప్పవు' అని సోమవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# అందెశ్రీ ఇకలేరు

అంతిమయాత్రకు ఏర్పాట్లు అందెశ్రీ భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం స్థానిక జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఉంచారు. సాయంత్రం 5.30 గంటలకు మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్ కిందికి చేర్చారు. అందెశ్రీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని, సంబంధిత ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని సీఎస్ రామకృష్ణారావును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీట్ జంగిల్‌గా మారిన మహానగరం నుంచి దూరంగా జరగాలనే నిర్ణయంతో అందెశ్రీ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో సొంతంగా మరో ఇంటి నిర్మాణం చేపట్టారు. అది ఇంకా పూర్తికాలేదు. ఆయన కోరిక నెరవేరకుండానే శాశ్వత నిద్రలోకి చేరుకున్నారు. అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ఘట్‌కేసర్‌లోనే మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట మధ్య అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రముఖులు పాల్గొననున్నారు.

**భౌతికకాయానికి నివాళులు**

లాలాపేటలోని జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఉంచిన అందెశ్రీ భౌతికకాయాన్ని.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ నేతలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ ఈటల రాజేందర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, ఓయూ వీసీ కుమార్ మొలుగరం, ప్రొఫెసర్ హరగోపాల్, అఖిల భారత రచయితల సంఘం అధ్యక్షుడు జూకంటి జగన్నాథం, డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, సీపీఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమ, ఎం.హనుమేష్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ, పలువురు కవులు, కళాకారులు, ఉద్యమకారులు, అభిమానులు నివాళి అర్పించారు. మంగళవారం ఉదయం వరకు కళాకారులు పాటల కార్యక్రమం నిర్వహించనున్నారు.

# రెండో విడతకు రంగం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

ఉన్నారు.రెండో విడతలో 1,302 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో 1,165 మంది పురుషులు, 136 మంది మహిళలు. ఒక ట్రాన్స్‌జెండర్ పోటీలో ఉన్నారు.

45,399 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో 40,073 గ్రామీణ ప్రాంతాల్లో, 5,326 పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి.

రెండో విడతలో కొత్త ఓటర్లు 5,28,954 మంది.

సున్నిత ప్రాంతాల్లో ఓటింగ్ సమయాన్ని కుదించారు.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

నేపాల్ సరిహద్దులను ఈ నెల 11వ తేదీ వరకూ మూసివేశారు.

రెండో విడతలో అతి చిన్న నియోజకవర్గం భాగల్పూర్ (23.887 చదరపు కిలోమీటర్లు).

అతి పెద్ద నియోజకవర్గం ఛాయిన్‌పుర్ (1,814.15 చదరపు కిలోమీటర్లు).

అతి తక్కువ ఓటర్లున్న నియోజకవర్గం మఖ్దుంపుర్. ఇక్కడ 2,47,574 మంది ఓటర్లున్నారు.

ఎక్కువ మంది ఓటర్లున్న నియోజకవర్గం హిసువా. ఇక్కడ 3,67,667 మంది ఓటర్లున్నారు.

రెండో విడతలో 595 పోలింగ్ బూత్‌లలో అందరూ మహిళా అధికారులే బాధ్యతలు నిర్వహిస్తారు.

316 మోడల్ పోలింగ్ బూత్‌లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

సగటున ఒక్కో పోలింగ్ బూత్‌లో 815 మంది ఓటేస్తారు.

63,373 మంది ఇంటివద్ద ఓటేయనున్నారు.

100 ఏళ్లు దాటిన ఓటర్లు రెండో విడతలో 6,255 మంది ఉన్నారు.

సాసారం, గయా పట్టణం, ఛాయిన్‌పుర్ నియోజకవర్గాల్లో అత్యధికంగా 22 మంది చొప్పున అభ్యర్థులు బరిలో ఉన్నారు.

అతి తక్కువగా ఐదేసి మంది అభ్యర్థులు బరిలో ఉన్న నియోజకవర్గాలు.. లారియా, ఛాన్‌పటియా, రాక్సాల్, సుగౌలి, త్రివేణిగంజ్, బాన్‌మంఖీ.

# ఎన్నికల సమయాల్లో నిబంధనల ప్రకారమే కేసుల నమోదు

- మొదటి పేజి తరువాయి

వచ్చే ఎన్నికల్లో అయినా ఈ మార్గదర్శకాలను అమలుచేసేలా చూడాలని పేర్కొంది. కేసుల నమోదులో నిబంధనలను అమలుచేయలేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిలపై నమోదు చేసిన కేసులను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పటాన్‌చెరులోని ఓ ఫంక్షన్‌హాలులో డబ్బు పంపిణీ చేస్తున్నారన్న అభియోగంపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ మహిపాల్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ సోమవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా.. పోలీసులు కేసు నమోదుచేసిన తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఐపీసీ సెక్షన్188 కింద కేసులు నమోదు చేసినపుడు సీఆర్‌పీసీ సెక్షన్195లో పేర్కొన్న ప్రక్రియను అనుసరించాల్సి ఉందని 2018లోనే సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొందని, ఇటీవల మద్రాసు హైకోర్టు సింగిల్ జడ్జి కూడా మార్గదర్శకాలు జారీ చేశారన్నారు. అయితే ఈ కేసు నమోదుచేసే సమయంలో ఆ ప్రక్రియను అమలుచేయలేదని తప్పుబట్టారు. ఫిర్యాదు చేయగానే.. ఏమీ పరిశీలించకుండా కేసు నమోదు చేస్తున్నారన్నారు. ఈ సెక్షన్ కింద అభియోగాలకు రాతపూర్వకంగా ఆధారాలుండాలన్నారు. ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ లేదంటే అభియోగపత్రంలో అయినా పేర్కొనాలన్నారు. ఇవేవీ లేకుండా కోర్టు కూడా అభియోగపత్రాన్ని విచారణ నిమిత్తం పరిగణనలోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. మహిపాల్‌రెడ్డిపై కేసు నమోదు సందర్భంగా భారత రాష్ట్ర సమితికి చెందిన నలుగురు రూ.52,400 నగదుతోపాటు కొంతమంది ఓటరు ఐడీలను కలిగిఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారని .. అయితే ఇందులో ఓటర్లున్నారా.. లేదా.. అన్నది పేర్కొనలేదన్నారు. ఓటర్లు లేకుండా డబ్బు ఎవరికి పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఓటర్లు ఉన్నట్లు ఫిర్యాదులోగానీ, అభియోగపత్రంలోగానీ లేదని అందువల్ల ఈ కేసును కొనసాగించలేమంటూ.. కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సెక్షన్188 కింద పైలట్ రోహిత్‌రెడ్డిపై నమోదైన కేసును కూడా కొట్టివేశారు. ఇలాంటి కేసులు లెక్కకుమించి పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల సమయం వృథా అవుతోందని, ఇకపై మార్గదర్శకాలు జారీ చేయాలంటూ డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మొదటి పేజి తరువాయి

రైతులకు సమయానికి చెల్లింపులు చేయడమే కాకుండా, నిల్వ సౌకర్యం, రవాణా సదుపాయాలు కల్పిస్తూ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని, పంటలు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 45 శాతం ధాన్యం కొనుగోలు చేయగా.. వచ్చే 4 వారాల్లో మొత్తం ధాన్యం కొనుగోళ్లలో 55 శాతం పూర్తి చేసి మొత్తం 80 లక్షల టన్నుల లక్ష్యానికి చేరాలి. ధాన్యం పత్తి, ఇతర పంట ఉత్పత్తుల సేకరణకు సోమవారం వారు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్, తుమ్మల మాట్లాడారు.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు: ఉత్తమ్**

ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ కొత్త మైలురాయిని అధిగమించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 8.54 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తయ్యాయి. నిరుటి కంటే ఇది రెండింతలు ఎక్కువ. ఇప్పటివరకు 3.95 లక్షల టన్నుల సన్నాలు, 4.59 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం కొన్నాం. ఈ ఏడాది 1,21,960 మంది రైతులు రూ.2,041.44 కోట్ల విలువైన ధాన్యం విక్రయించారు. ఇందులో రూ.832.90 కోట్లు ఇప్పటికే చెల్లించగా, మిగిలిన రూ.1,208.54 కోట్లు 48 గంటల్లో చెల్లిస్తాం. సన్నాల బోనస్ మొత్తం గత ఏడాది రూ.43.02 కోట్లు ఉండగా.. ఈ సంవత్సరం రూ.197.73 కోట్లకు పెరిగింది. అందులో రూ.35.72 కోట్లు చెల్లించాం. వర్షాలతో తడిసిన ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి, దాని కోటా కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలి.

**నవంబరు కీలకం: మంత్రి తుమ్మల**

"మొంథా తుపాను నుంచి రైతులు కొంతవరకు కోలుకుంటున్న సమయంలో.. మళ్లీ వర్షాల వల్ల లేదా పాలన జాప్యాల వల్ల రైతులు నష్టపోరాదు. ధాన్యం తడవకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచాలి. నవంబరు నెల పంటల సేకరణకు అత్యంత కీలకం. పత్తి కొనుగోళ్ల పరిమితిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్లకు పెంచేందుకు, తేమ శాతం నిబంధనలను సడలించాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వర్షాల కారణంగా రంగు మారిన సోయాబీన్ పంటను కొనడానికి అనుమతించాలి. తుపాను కారణంగా జరిగిన నష్టాలపై వ్యవసాయశాఖ రూపొందించిన పంటనష్టం నివేదికను పంపాం. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.

# జూబ్లీహిల్స్ లో గెలుస్తున్నాం.. మెజార్టీపైనే దృష్టి పెట్టండి

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించబోతున్నారని, ఇప్పుడు మనం మెజార్టీ మీదే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ ఉదయం ముఖ్యనేతలు,పీసీసీ చీఫ్,? మంత్రులతో సీఎం తన నివాసంలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ లో పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతోందని, దానిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోల్ మేనేజ్ మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు బూత్ లెవల్ కమిటీలను మానిటరింగ్ చేయాలని అన్నారు. రేపు పోలింగ్ ముగిసే వరకు మంత్రులంతా అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. పోలింగ్ శాతం పెంపు, పార్టీ నేతలు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం చేశారు. పోల్ మేనేజ్ మెంట్ పై సీఎం కీలక సూచనలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీలో డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం నేరుగా జూబ్లీహిల్స్ లోని జూబ్లీహిల్స్ రిక్రియేషన్ క్లబ్ లో మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. సమావేశంలో భట్టితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు పాల్గొన్నారు. పోల్ మేనేజ్ మెంట్ పైనే ప్రధానంగా చర్చించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఎన్నికల సిబ్బంది సాయంత్రం లోగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ ఉంటుందని కర్ణన్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఉంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఈ నెల 14న తేలనుంది.

## ప్రజల ఆస్తి వివాదాల్లో తలదూరుస్తున్న ఎమ్మెల్యేలు

- మొదటి పేజి తరువాయి

పడనివ్వడం లేదని పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే వ్యవహారం తన దృష్టికి వస్తే, తీరుమారాలని హెచ్చరించానని చెప్పారు. కూటమిలోని ఏ పార్టీ ఎమ్మెల్యేలు తప్పుచేసినా కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇన్‌ఛార్జి మంత్రులు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు.. పవన్ కల్యాణ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఉపేక్షించవద్దని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీచేయాలని ఆయన సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులూ చొరవ తీసుకోవట్లేదని, తనకు వస్తున్న అర్జీల్లోనూ 60–70% అవేనని తెలిపారు. ప్రజల ఆస్తుల వ్యవహారాల్లో ప్రభుత్వం స్పందించకపోతే చులకనవుతామని పవన్ పేర్కొన్నారు.

దానిపై సీఎం స్పందిస్తూ... ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే వారిని గాడిలో పెట్టాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని తెలిపారు. "ఎమ్మెల్యేల పనితీరు మారాలి. లేకపోతే గత ఎన్నికల్లో 50 వేలకుపైగా మెజార్టీలు వచ్చిన వారికి వచ్చే ఎన్నికల్లో 10వేల మెజార్టీ కూడా రాకపోవచ్చు" అని సీఎం వ్యాఖ్యానించారు. ఇన్‌ఛార్జి మంత్రులు చొరవ తీసుకుని రెవెన్యూ సమస్యల్ని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అనంతపురం జిల్లాలో కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహసీల్దారులంతా కూర్చుని, ఒకేసారి 400 సమస్యల్ని పరిష్కరించారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చెప్పడంతో అలాంటి మంచి అలవాట్లను అనుసరించేలా రాష్ట్రమంతా ఆదేశాలు జారీచేద్దామని సీసీఎల్ఏకు సీఎం సూచించారు.

## ప్రచారం కోసం సుప్రీం కోర్టు కు రావొద్దు..

- మొదటి పేజి తరువాయి

లో పూర్తి చేసి నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని కేఏ పాల్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. దీని పై కేఏ పాల్ పై అత్యున్నత ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ విషయం పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ను ఆశ్రయించాలని కేఏ పాల్‌కు సూచించింది. కాగా, ఇప్పటికే కేఏ పాల్ అనేక అంశాల్లో చాలా సార్లు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే, కేఏ పాల్ వేసిన చాలా పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ నేపథ్యం లోనే సుప్రీం కోర్టు పై విధంగా వ్యాఖ్యానించింది. ప్రస్తుత పిటిషన్ తరహాలోనే 2024 లో తిరుమలను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలంటూ సుప్రీం కోర్టులో పాల్ పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్ డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లకు (ఈవీఎం) బదులు, బ్యాలెట్ పేపర్లను వినియోగించాలంటూ 2024 లో కేఏ పాల్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ధర్మాసనం ఆ పిటిషన్ ను కొట్టేసింది. 2023లో తెలంగాణ సెక్రటేరియట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం పై సీబీఐ విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు దేశంలో జరిగే అగ్నిప్రమాదాల పై సీబీఐతో విచారణ జరిపించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది.

## రాష్ట్రం లోని ప్రతి స్కూల్లో ఇక పై వందేమాతరం పాడాల్సిందే.!

- మొదటి పేజి తరువాయి

అలవడతాయన్నారు. కొత్త జిన్నాలకు తెరలేపకుండా:

వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి ఎప్పటి కప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేప కుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 7 న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా ఆనంద్ మఠ్ నవలలో ప్రచురిత మైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి. దీనిని ఏడాది పాటు దేశ వ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని ఇటీవల దిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. వందేమాతరం అనే పదం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం సహా.. నూతన భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మోదీ పేర్కొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం కార్తీకమాస వనభోజనాలు







**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాతర్లపాడు గ్రామం నందు తేలుకుంట్ల పురుషోత్తం మామిడి తోట యందు కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం అత్యంత వైభవ్వేతంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ గొల్ల రాధాకృష్ణమూర్తి ఆర్యవైశ్య కార్పొరేషన్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా రాష్ట్ర కార్యదర్శి చారుకుంట్ల లక్ష్మీనరసింహమూర్తి జిల్లా నాయకులు కొంచెం కృష్ణారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు మాసెట్టి వరప్రసాద్ పాల్వాయి సీతయ్య చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి బోనకల్ మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ట్రెజరర్ కనకచర్ల రాజారావు ఎక్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ మండల అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు కోశాధికారి కొండా దుర్గా శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు గౌరవ సలహాదారు వేములపల్లి సూర్యనారాయణ మరియు వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ మాజీ అధ్యక్షులు తేలు కుంట్ల ఓంకార్ మరియు మండల సభ్యులు తేలుకుంట్ల శంకర్రావు తేలుకుంట్ల విజయకుమార్ గౌరవ సలహాదారులు తేలుకుంట్ల పురుషోత్తం కాజా చక్రధర్ రావు పెనుగొండ రామారావు జిల్లా కౌన్సిల్ సభ్యులు వెచ్చ మంగపతి రావు యాదరామారావు గుర్రం శ్రీనివాసరావు సింగవరపు అప్పారావు చిన్ని నాగేశ్వరరావు తదితరులు మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతములు ఆచరించడం జరిగింది.

## సుగుణమ్మ కు సిపిఐ పార్టీ జెండా కప్పి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో సిపిఐ పార్టీ సినియర్ సభ్యురాలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వంకాయలపాటి సుగుణమ్మ (92) మృతి చెందినారు వారి పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవింద్రరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు ఏపూరి రవీంద్రబాబు పావులూరి మల్లికార్జునరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల నాయకులు ఆళ్ళ రవీందర్ తాళ్లరి యాదగిరి గుడిపూడి మాధవరావు కొత్తపల్లి రమేష్ గ్రామ శాఖ కార్యదర్శి భైరబోయిన హనుమంతరావు తదితరులు ఉన్నారు

## సిపిఐ పార్టీ సీనియర్ సభ్యురాలు తెలంగాణ పోరాట యోధురాలు సుగుణమ్మకు నివాళు లర్పించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**భారత కమ్యూనిస్టు పార్టీ (%జూ×%) సీనియర్ సభ్యురాలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వంకాయలపాటి సుగుణమ్మ పార్ధివదేహాన్ని మత్కపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ వయస్సు చైర్మన్ మడుపల్లి భాస్కర్ , కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బస్వయ్య, ఆవుల బాబులు సందర్శించి నివాళు లర్పించారు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు




# జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 10,** సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినుల తో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం మరియు రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.

కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది మరియు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత, యువ నాయకుడు శ్రీకాంత్

**నవంబర్ 10 (సీ కే న్యూస్) చేగుంట:**నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామానికి చెందిన పాలిటి రాజు తల్లి లక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న లిసంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం మరియు 50 కేజీ ల బియ్యం అందజేశారులి. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడియారం ప్రభాకర్, పెద్దపోత చంద్రం ,గోరిమిండ్ల శ్రీనివాస్ ,కత్తుల నరసింహులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం కార్తీక వనమాసారాధన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం పాతల్లపాడు గ్రామం నందు తేలుకుంట్ల పురుషోత్తం గారి మామిడి తోట యందు కార్తీక వనమాసారాధన కార్యక్రమం అత్యంతవైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం వారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ ని సంఘం వారు శాలువా కప్పి సన్మానించినారు..

ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ. ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు.కోశాధికారి కొండా దుర్గా శంకర్. మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ముందుగా సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడం జరిగింది

# అందెశ్రీకి ఘన నివాళులర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ కవిగా పేరుగాంచిన రచయిత అందే శ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటన్నారు . సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన కవితలు, పాటలు తెలంగాణ భాష, సంస్కృతులకు అద్దం పట్టాయి. నిత్య జీవితంలోని కష్టాలను, ప్రకృతి అందాలు, మానవ సంబంధాలను ఆయన కవిత్వం కళ్ళకు కట్టినట్లు చూపింది."జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" పాట తెలంగాణ ప్రజల గుండె చప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన లోఆయన పాత్ర చిరస్మరణీయము. ఆయన మరణం తీరని లోటు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడినీ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి పసియుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మరియు పాండు పాల్గొన్నారు.

## వంకాయలపాటి సుగుణమ్మకు పూలు మాల వేసి నివాళులర్పించిన మధిరనియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మాతృమూర్తి , కామ్రేడ్ వంకాయలపాటి సుగుణమ్మ (92) భౌతిక కాయాన్ని సందర్శించి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో %దీ=జా% పార్టీ నాయకులు మంకెన రమేష్, గురజాల హన్మంతరావు, వంకాయలపాటి లచ్చయ్య , శివ , కొమ్మినేని వెంకటేశ్వర్లు , సామినేని బాబురావు, అప్పారావు, నెల్లూరి రమేశ్ , కోపూరి నవీన్, కొల్లి బాబు, పువ్వాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ బాలుర పాఠశాలలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

**సి.కే న్యూస్ నవంబర్ 10 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ , శిక్షణ కార్యక్రమాన్ని ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రాముడన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణకు ధర్మసాగర్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించగా, నవనీత్ కుమార్, రామకృష్ణలు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. ఈ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ డాటా క్యాప్చర్ ఫార్మాట్లు శిక్షణలో ఇచ్చిన విధంగా పూర్తిచేసి రెండు రోజుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేయాలని తెలియజేశారు.

# టీ స్టాల్ లోకి దూసుకెళ్లిన కారు

**నవంబర్ 10 (సీ కే న్యూస్) చేగుంట**

నార్సింగి మండల పరిధిలోని వల్లూరు గ్రామం వద్ద జాతీయ రహదారి 44 పై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలకు వెళితే హైదరాబాదు నుంచి నిజామాబాద్ వైపు వెళు _న్న ఒక కారు ముందు,అకస్మాత్తుగా వచ్చిన ఆటోను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ కారు పై నియంత్రణ కోల్పోయాడు. దీంతో అదుపు తప్పిన కారు, రహదారి పక్కన ఉన్న టీ కొట్టు, కిరాణా దుకాణం లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలు కాగా ఒక ద్విచక్ర వాహనము ధ్వంసం అయింది. సమాచారం తెలుసుకున్న నార్సింగి ఎస్ఐ బీమరి సృజన స్టేషన్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,



# నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు రైతులు

**నవంబర్ 10, (సీ కే న్యూస్) చేగుంట :**ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడి వస్తుందని చేగుంట మండలం రుక్మపూర్ గ్రామ రైతులకు సీడ్ కంపెనీ వారు ప్రయోగాత్మకంగా వరి, మగ రకం విత్తనం 45,47 (మగరకం విత్తనం) అంటూ కంపెనీవారు రైతులకు చెప్పడంతో సుమారు 40 మంది రైతులు దాదాపు 100 ఎకరాల్లో విత్తనం వేశారు దిగుబడి రాకపోవడంతో చేతికి వచ్చే సమయంలో పంట ఎండిపోవడం, వరికి గొలలు రాకపోవడం వల్ల పూర్తిగా నష్టాయారు, ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడి వస్తుందని సీడ్ కంపెనీ వారిని నమ్మినందుకు కన్నీళ్లు మిగిలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రయోగాత్మకంగా దొడ్డు రకం విత్తనమని కంపెనీ వారు చెప్పి ఇచ్చారని రైతులు తెలిపారు పంట కోతకు వచ్చే సమయంలో వారికి కొన్ని పొలాల్లో ఒకటి రెండు పిలకలు మాత్రమే వచ్చాయని,మరికొంతమంది రైతుల పొలాల్లో మాత్రం మొత్తం పంట ఎండిపోయిందని రైతులకు తెలిపారు లాభం రావడం దేవుడేరుగు కానీ కనీసం పెట్టిన పెట్టుబడి దిగబడి కూడా రాకపోవడంతో రైతులు కన్నీరు పెట్టారు, ఎవరికి చెప్పాలో ఏం చేయాలో అర్థం కాక రైతులు వ్యవసాయ అధికారులకు చూపిన విత్తనాల ప్రాబ్లమ్ అని తెలిపారు. ఒక్కో రైతు ఎకరాకు సుమారు 25 వేల నుండి 30 వేల వరకు ఖర్చు చేశారు ఈ నకిలీ విత్తనాల పట్ల రుక్మాపూర్ గ్రామంలో 40 మంది రైతులకు సుమారు 20 లక్షల వరకు నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, విత్తనాలు ఇచ్చిన సీడ్ కంపెనీ సూపర్వైజర్ ఫోన్ లేపడం లేదని కనీసం మళ్ళీ గ్రామానికి కూడా రావడం లేదని ఈ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయామని అధికారులకు పోలీసులకు రైతులు ఫిర్యాదు చేశారు పిలుకలు తక్కువగా వస్తున్నాయని సూపర్వైజర్ కు ఫోన్ చేస్తే అతను చెప్పిన మందు కొనుగోలు చేసి పొలానికి పిచికారి చేసామని దీంతో పంట పూర్తిగా మాడిపోయిందని గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్, గణేష్, లక్ష్మీ, రామచంద్రం, మోహన్, అనే రైతులు లబోదిబోమన్నారు సదరు విత్తన కంపెనీ పై చర్యలు తీసుకోవాలని మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు, విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాధికారితో, గ్రామస్తులతో కలిసి వ్యవసాయ పొలాలను తనిఖీ చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి, సీడ్ కంపెనీ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రైతుల కోరారు,




## మహాకవి అందెశ్రీ మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 10,**మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళులర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ు "తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ. ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ సీనియర్ న్యాయవాదులు వారిని కొనియాడారు మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## డా.అందెశ్రీ మరణం పట్ల, జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ సంతాపం



**నవంబర్ 10 ( సీ కే న్యూస్) చేగుంట /** వారి అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్

ప్రముఖ కవి, 'జయ జయ హే తెలంగాణ...' ఉద్యమ గీత రచయిత డా. అందెశ్రీ మరణం పట్ల తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.

అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని బుడ్డ భాగ్యరాజ్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. తాజామాజీ సర్పంచ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కావేటి యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన, సోలిపేట సతీష్ రెడ్డి





**నవంబర్ 10 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామానికి చెందిన కావేటి యాదయ్య మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,మరియు బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి,మోహన్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గణేష్,రవి,శ్రీకాంత్,మహేష్, యాదయ్య,బాల్ రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డి ఎం హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన తుకారం రాథోడ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 10,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సోమవారం అధికారికంగా తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాఖ కార్యకలాపాలపై సౌజన్య భేటీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లాలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ తేజశ్రీ, పుల్లారెడ్డి, శృతి, డెమో, నాగలక్ష్మి, డిపిఎంవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని వారన్నారు

## గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి...

- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి...
- పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 10,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

గద్దల రమేష్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), నవంబర్ 10,**ప్రముఖ కవి, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డా. అందే శ్రీ మరణం దిగ్భ్రాంతి కి గురి చేసిందని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ తెలిపారు ఈ మేరకై సోమవారం మాట్లాడుతూ

జయ జయహే తెలంగాణ పాట మలిదశ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో యావత్తు తెలంగాణ ఊపేసింది అని అన్నారు, అప్పట్లో అందే శ్రీ రచించిన గీతాన్ని తెలంగాణ ప్రజల గుండె చప్పుడై మార్మోగినది కొనియాడారు అదే పాట ఎక్కడ చూసినా సభలులోను, సమావేశాలు, ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, ఎక్కడ చూసినా అదే పాట అందరూ యావత్తు తెలంగాణ ప్రజలు జయజయహే తెలంగాణ అంటూ ముక్కోటి గొంతుకలై నినాదించారు తెలంగాణ సాధన అనంతరం ఈ పాటను రాష్ట్ర గీతం చేయాలని వినతులు వచ్చిన అది సాధ్యపడలేదు 2024లో జయ జయహే తెలంగాణను ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించింది అని గద్దల రమేష్ అన్నారు, అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.

## CPIవందేళ్ల పండుగ ఖమ్మంలో



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**సిపిఐ పార్టీ శత జయంతి ముగింపు ఉత్సవాల డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే మహా ప్రదర్శన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి కోరుతూ చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో వాల్ రైటింగ్ రాయించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ శాఖ కార్యదర్శి నరేష్ బూడిగా బిక్షం వెంకటరరావు తదితరులు ఉన్నారు

## చిన్న మండవ మున్నేరు ఇసుక ర్యాంపుని పరిశీలించిన రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణం నిమిత్తం ఇసుక అవసరం దృష్టిలో ఉంచుకొని చిన్న మండవ దగ్గర ఇసుక లభ్యత పై %వీూణూ, ఌూ×, ఌూవీ%, గ్రామస్తుల యుక్తంగా పరిశీలించినైనది. రైతులతో మాట్లాడనైనది. రెండు రోజులలో ర్యాంప్ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఇసుక సరఫరా చేయబడును. లబ్ధిదారుల అని పేరుతో ఇసుక అక్రమ రవాణా జరిగితే అట్టి వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయబడును. ఇట్టి విషయం లో లబ్ధిదారులు, చిన్న మండవ ప్రజలు మరియు ట్రాక్టర్ ఓనర్ లు సహకరించగలరు. మండల తాసిల్దార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ. ఇందిరమ్మ ఇల్లు. లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నూతన రెగ్యులర్ డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్

- మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 10,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన రెగ్యులర్ డిఎంహెచ్ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ . రాథోడ్ తుకారం ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. శివకుమార్, ట్రెజరర్ డాక్టర్. మురళి, డాక్టర్. ప్రసాద్, డాక్టర్. చైతన్య, డాక్టర్. పుల్లారెడ్డి, డాక్టర్. తేజశ్రీ, డాక్టర్. రాకేష్, డాక్టర్. ప్రియాంక, డాక్టర్ వెంకటేష్, డాక్టర్. హరీష్ పాల్గొన్నారు.

## ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా ఉర్దూ దినోత్సవం :

**నవంబర్ 10 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో అల్లామా ఇక్బాల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు మాట్లాడుతూ అల్లామా ఇక్బాల్ సేవలను స్మరించుకుంటూ పిల్లలు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలాని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పాఠశాల కో–ఆర్డినేటర్ జాకీర్ మరియు ఉపాధ్యాయులు కలిసి ఉర్దూ ఉపాధ్యాయులు ఐనా మరూఫ్ అలీ, అక్బర్, ఇస్రత్ సిద్దిఖా లను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.

## చింతకాని మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో చినమండవ విద్యార్థిని నాగెల్లి గీతిక ప్రథమ స్థానం

- అభినందనలు తెలియజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నాగేల్లి గీతిక %వా%% హనుమంతరావు మండల స్థాయిలు జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం జరిగింది.. నేడు జరిగిన పోటీలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి కి జరిగే వ్యాసరచన పోటీలకు ఎంపిక అయింది... మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు మరియు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు...

## ఆయిల్ పామ్ లాభసాటి పంట....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆయిల్ పామ్ పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, అకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు.

నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు.

దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు.

రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు.

కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** కౌలు రైతులు మద్దతు ధరకు సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారుల బెడద లేకుండా సాగుచేసిన పత్తిని కౌలు రైతులు మద్దతు ధరకు విక్రయానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు.

సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి కౌలు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకొని, అనంతరం సిసిఐ కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

- జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు.

స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు.

నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు...

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,**2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మంత్రి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామకృష్ణరావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి అన్నారు.

ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు.

తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్లే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.

సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రారంభం కావాలసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పెమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా యంత్రాగం పని చేయాలని ఆదేశించారు. 1.3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు గసంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి
- ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి
- వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎవ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.

మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు.

ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు.

మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు.

భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.


1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు.

జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు.

ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వశక్తులు ఒడ్డిన పార్టీలు




**హైదరాబాద్, నవంబర్ 10, :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ అని చెప్పాలి. ఈ ఉప ఎన్నిక ఫలితంతో అన్ని అనుమానాలకు చెక్ పెట్టవచ్చున్నది ఆయన ఆలోచన. అదే సమయంలో ఏ మాత్రంతేడా వచ్చినా అందుకు రేవంత్ రెడ్డి పార్టీ పరంగా ఇబ్బందులు కూడా ఎదుర్కొనాల్సి వస్తుంది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో కూడా రేవంత్ రెడ్డి బస్తీ పర్యటనలు చేస్తూ, కార్నర్ మీటింగ్ లలో పాల్గొంటూ, రోడ్ షో లుచేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వశక్తులూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం వినియోగిస్తున్నారు. అందుకే తనతో పాటుమంత్రివర్గాన్ని మొత్తాన్ని ప్రచారంలోకి దించారు.బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు కావడంతో పాటు సెంటిమెంట్ ఏదైనా పనిచేసే అవకాశముందని భావించిన రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లేకనపడుతుంది. నిజంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక రేవంత్ పాలనకు పరీక్ష అని చెప్పాలి. రెండేళ్ల పాలనకు ఇది రెఫరెండంగానే ప్రజలు చూడకపోయినా ప్రత్యర్థులు, హైకమాండ్ చూస్తుందనడంలో ఎలాంటిసందేహం లేదు. అధికారంలో ఉండి ఉప ఎన్నికలో పార్టీకి విజయం సాధించి పెట్టకపోతే వచ్చే విమర్శలకు కూడా రేవంత్ రెడ్డి తట్టుకుని నిలబడాల్సి ఉంటుంది. ఆ విషయం ఆయనకు కూడా తెలుసు. అందుకే సైన్యాన్నిమొత్తాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలోనే మోహరించారు. మరొకవైపు ఈ ఎన్నిక తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నిక ఫలితం ప్రభావం కూడా లోకల్ ఎన్నికలపై పడుతుంది.అయితే రేవంత్ రెడ్డి పూర్తిగా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో వచ్చాయి. అందుకే సామాజికవర్గాల వారీగా సమావేశమవుతూ రేవంత్‌రెడ్డి విజయాన్ని గాంధీభవన్ కు చేరువ చేసే ప్రయత్నంలో పడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపు లక్షన్నర మంది ముస్లిం సామాజికవర్గానికి చెందిన ఓటర్లున్నారు. వీటిలో 80 శాతం ఓట్లు పడితే చాలు అనిభావించారు. ఎంఐఎం మద్దతు కూడా తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రాంత ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, సినీ కార్మికులకు వరాలుప్రకటించడం వంటి చర్యలతో ముందుకు వెళుతున్నారు. మరి చివరకు ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందన్నది చూడాలి.గులాబీకి ఊహించనిషాక్జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి ప్రచారం ముగిసింది. ఇన్ని రోజులపాటు నేతలు పోటాపోటీగా ప్రచారం చేశారు. చివరి రోజు కూడా నేతలు ఎవరూ తగ్గలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీట్ దీ ప్రెస్ కార్యక్రమంనిర్వహించారు. భారత రాష్ట్రపతి అధినేత కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు. కేటీఆర్ కూడా అదే స్థాయిలో రెస్పాండ్ అయ్యారు. ఇక బిజెపి నేతలు అటు గులాబీ పార్టీని.. ఇటు కాంగ్రెస్ పార్టీని తీవ్రస్థాయిలో విమర్శించారు.ఈ పరిణామాలు జరుగుతుండగానే గులాబీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. మాగంటి గోపీనాథ్ తల్లి, మొదటి భార్య కుమారుడు తెరపైకి వచ్చారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లోవిలేకరుల సమావేశం నిర్వహించారు. "నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నన్ను బెదిరించారు.. హాస్పిటల్ రావద్దని అన్నారు. మిగతా విషయాలు తర్వాత మాట్లాడుకుందాం అని చెప్పారు. మా నాన్నఆరోగ్య పరిస్థితి గురించి చెప్పలేదు. నన్ను మాత్రమే కాదు, మా పెదనాన్న కూడా రావద్దని చెప్పారు. నాకు మా గంటి సునీత నుంచి ఫోన్ కూడా వచ్చింది. ఆ ఫోన్ నెంబర్, అఫిడవిట్ లో ఆమె ప్రస్తావించిన ఫోన్ నెంబర్ఒకటే. కావాలంటే మీరు చూసుకోండి. హాస్పిటల్ రావద్దని ఒక నోట్ కూడా పంపారు. ఆ నోట్ లో మా కుటుంబ సభ్యుల పేర్లు ప్రస్తావించారు. ఇలా మమ్మల్ని అనుక్షణం ఇబ్బంది పెట్టారు. కనీసం మా నాన్న చివరిచూపు కూడా మమ్మల్ని చూసుకోకుండా చేశారని" మాగంటి గోపీనాథ్ కుమారుడు, మాగంటి గోపీనాథ్ తల్లి ఆరోపించారు.మాగంటి గోపీనాథ్ మరణానికి సంబంధించి తనకు అనుమానాలు ఉన్నాయని మొదటి నుంచికూడా ఆయన మాతృమూర్తి ఆరోపిస్తూ వస్తున్నారు. ఇటీవల గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ను ఉద్దేశించి ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు తెరపైకి మాగంటి గోపీనాథ్ కుమారుడువచ్చారు. కీలకమైన ఆధారాలను బయటపెట్టారు. తమ తండ్రి మరణం తర్వాత ఏ స్థాయిలో ఇబ్బంది పెట్టారో ఆయన వివరించారు. పోలింగ్ కు ఒకరోజు ముందుగానే వారు ఈ విషయాలు వెల్లడించడంతో.. గులాబీ పార్టీకిషాక్ తగిలే విధంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మాగంటి గోపీనాథ్ విషయంలో మొదటినుంచి కేటీఆర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని.. అది ఇప్పుడు నిరూపితమైందని కాంగ్రెస్ నాయకులుచెబుతున్నారు. మాగంటి గోపీనాథ్ మాతృమూర్తి.. ఆయన మొదటి భార్య కుమారుడు కీలకమైన విమర్శలు చేసిన నేపథ్యంలో గులాబీ పార్టీ నాయకులు ఏ విధంగా స్పందిస్తారు? మాగంటి సునీత ఎలా రెస్పాండ్అవుతారు? అనే విషయాలకు సమాధానాలు తెలియాల్సి ఉంది.

# సిటీలో వీధికుక్కలపై గ్రేటర్ అధికారుల దృష్టి



**హైదరాబాద్, నవంబర్ 10, :** సుప్రీంకోర్టు తాజా ఆదేశాల మేరకు.. హైదరాబాద్‌లో వీధి కుక్కల బెడదను అరికట్టేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలతో నగరంలోని ఆసుపత్రుల పరిసరాల వద్దఈ కార్యక్రమం మొదలైంది. తొలి రోజునే 277 కుక్కలను పట్టుకున్నారు. వీటికి స్టెరిలైజేషన్, టీకాలను ఇచ్చి.. జీహెచ్ఎంసీ సంరక్షణ కేంద్రాలకు తరలిస్తారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు వంటి జనాలుఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ డ్రైవ్‌ను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల కుక్కల దాడులు పెరగడంతో.. ప్రజల భద్రతనుదృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ చర్యలు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండటం విశేషం. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు.. వెటర్నరీ విభాగంసిబ్బంది వీధి కుక్కలను పట్టుకునేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించారు. ఈ డ్రైవ్‌ను ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించి అమలు చేస్తున్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభమైన తొలి రోజునే,

నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టు పక్కల ఏరియాల్లో ఏకంగా 277 వీధి కుక్కలను విజయవంతంగా పట్టుకున్నారు. ఆసుపత్రులలో రోగులు, సందర్శకులు ఎక్కువగా ఉంటారు కాబట్టి.. ఈప్రాంతాలకు ముఖ్య ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రతను, ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ డ్రైవ్‌ను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఆసుపత్రుల వద్ద కుక్కలు తిరగడం వల్ల పరిశుభ్రత లోపించడంతో పాటు.. రోగులకు ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నారు.పట్టుకున్న ఈ వీధి కుక్కలను కేవలం ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలించడం కాకుండా.. వాటి సంఖ్యను శాస్త్రీయ పద్ధతిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పట్టుకున్న కుక్కలన్నింటికీ స్టెరిలైజేషన్ లేదా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. ఈపద్ధతిని యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం అని కూడా అంటారు. దీనివల్ల వాటి సంఖ్య పెరగకుండా నివారించవచ్చు. శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత వాటిని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలిస్తారు. తిరిగి.. వాటికి టీకాలు ఇచ్చి, కొద్ది రోజుల పర్యవేక్షణ తర్వాత మాత్రమే పట్టుకున్న ప్రాంతంలోనే సురక్షితంగా విడిచిపెడతారు.కమిషనర్ ఆర్వీ కర్ణన్ నగర ప్రజలకు భరోసా ఇస్తూ.. తొలి దశలో ఆసుపత్రులు, క్రీడా ప్రాంగణాలు,

రవాణాకేంద్రాలపై దృష్టి సారించామని తెలిపారు. తదుపరి దశలో పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లు వంటి ముఖ్యమైన పబ్లిక్ ప్రదేశాలు.. అలాగే పార్కులు, మార్కెట్ ప్రాంతాలలో కూడా ఈ డ్రైవ్‌ను కొనసాగిస్తామనిప్రకటించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా.. ఏబీసీ పద్ధతిని పకడ్బందీగా అమలు చేస్తూ.. హైదరాబాద్‌ను కుక్కల బెడద లేని నగరంగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# చకచకా కొనసాగుతున్న మేడారం పనులు



**వరంగల్, నవంబర్ 10**
మేడారం జాతరలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలను నివారించేందుకు తెలంగాణ విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం రూ. 4 కోట్లతో 37 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ వ్యవస్థను ఏర్పాటుచేస్తోంది. ఈ అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, భద్రత కల్పించనున్నారు.తెలంగాణ గిరిజనుల పండగ.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విద్యుత్తు సరఫరాలో తరచూ
ఏర్పడే అంతరాయాలను, ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్తు శాఖ ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టింది. వర్షంతో కూడిన ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్తు తీగలపై పడడం, వాటి వల్ల సరఫరాలోఅంతరాయం కలగడం సర్వసాధారణం. అంతేకాక, దట్టమైన అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతర సమయంలో దుకాణదారులు నేరుగా వైర్లను తగిలించుకుని విద్యుత్తును వాడుకోవడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంది.ఇక నుంచి వ్యాపారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడటం కదరదు. ఈ సమస్యలను అధిగమించేందుకు విద్యుత్తు శాఖ వినూత్నంగా కవర్డ్ కండక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.కవర్డ్ కండక్టర్ అంటేఅల్యూమినియం తీగ చుట్టూ ప్లాస్టిక్ తొడుగు (ఇన్సులేషన్) ఉన్న విద్యుత్తు తీగలు. ఈ ప్రత్యేక ఏర్పాటు కోసం సుమారు రూ. 4 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. తొలిసారిగా అమలు చేస్తున్న ఈ ప్రణాళికలోభాగంగా, చెట్లు ఎక్కువగా ఉండి విద్యుత్తు సరఫరాలో తరచూ అంతరాయం కలిగే ప్రధాన ప్రాంతాలను గుర్తించారు. మొత్తం 37 కిలోమీటర్ల పొడవునా కవర్డ్ కండక్టర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులోభాగంగా 33 కేవీ లైన్ 21.8 కిలోమీటర్లు, 11 కేవీ లైన్ 15.45 కిలోమీటర్లు సామగ్రిని సిద్ధం చేసే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది.ఇటీవల, ఈ వ్యవస్థ సామర్థ్యాన్ని పరీక్షించడానికి తాడ్వాయి మండలంకాటాపూర్ ప్రాంతంలో 3 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ వైరును ప్రయోగాత్మకంగా వేశారు. కాగా, కవర్డ్ కండక్టర్ ఏర్పాటు ఖర్చు సాధారణ విద్యుత్తు తీగల కంటే ఎక్కువ. 33 కేవీ లైన్ కవర్డ్ కండక్టర్ మీటరుకు రూ.563 (సాధారణ తీగ రూ. 125)11 కేవీ లైన్ కవర్డ్ కండక్టర్ మీటరుకు రూ. 274 (సాధారణ తీగ: రూ. 64) కవర్డ్ కండక్టర్ వేయాలంటే ప్రతి విద్యుత్తు లైన్‌లో మూడు వరుసలు తీగలు లాగాల్సి ఉంటుంది. దీనివల్ల సాధారణ తీగ కంటే కవర్డ్ కండక్టర్‌కు నాలుగింతలు ఖర్చు అధికంగా వస్తుంది. అయినప్పటికీ, ఈ కవర్డ్ కండక్టర్లు చెట్ల కొమ్మలు తగిలినా షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నిరోధిస్తాయి. ఖర్చు ఎక్కువైనా, ఈఏర్పాటుతో విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు చాలా వరకు తగ్గుతాయి, ముఖ్యంగా జాతర సమయంలో భక్తులకు నిరంతరాయంగా విద్యుత్తు అందించడానికి, ప్రమాదాలను నివారించడానికి ఇది దోహదపడుతుంది.

## అందేశ్రీ మృతి పట్ల సీఎం రవేంత్ తీవ్ర దిగ్భ్రాంతి

:ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు.అందె శ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తంచేశారు.స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలనిభగవంతున్ని ప్రార్థించారు.

## తిరుమలలో అపచారం.. మెట్ల మార్గంలో మాంసాహారం


తిరుమలలో మరోసారి అపచారం చోటు చేసుకుంది. తిరుమలలో మద్యం, మాంసంపై నిషేధం ఉంది. అయినా కొందరు మాత్రం నిబంధనలను అతిక్రమిస్తున్నారు. రూల్స్ పాటించే వారికేనని.. తమకు కాదంటూకొందరు బరితెగిస్తున్నారు. తరచూ మాంసం తింటూ.. మద్యం సేవిస్తూ పట్టుబడుతున్నారు. తాజాగా తిరుమల శ్రీవారి పాదాల చెంత.. మెట్ల మార్గంలో టీటీడీ సిబ్బంది మాంసాహార భోజనం తింటూ పట్టుబడ్డారు. టీటీడీ సిబ్బందే మాంసం తినడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాపేట్ లోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది.1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. అశువు కవిత్వచెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో జాతిని జాగృతం చేశారు. తెలంగాణ రాష్ట్రగీతం 'జయజయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అందుకున్నారు. 2024లో దాశరథికృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్నాయక్ పురస్కారం అందుకున్నారు

## కార్తీక సోమవారంతో వేములవాడకు పోటెత్తిన భక్తులు...

**భక్తుల రద్దీతో దర్శనానికి గంటల సమయం**



తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భారీగా తరలించిన భక్తులతో వేములవాడ ఆలయం భక్తజనసంద్రంగా మారింది. బారులు తీరి భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో దర్శనానికి నాలుగు నుంచి ఐదు గంటల సమయం పడుతుంది. ఉదయం శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు జరిగాయి. ఆలయ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాజన్న ఆలయంలో లఘు దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. శివునికిఇష్టమైన కార్తీక సోమవారం రోజున మహిళలు దేవాలయం ముందు కార్తీక దీపాలను వెలిగించారు. మూడవ సోమవారం సందర్భంగా సాయంత్రం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన జరుగుతుంది. కాగా,భక్తులు సమర్పించుకునే ఆర్జిత సేవలన్ని భీమేశ్వరాయంలో నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కును చెల్లించుకోవడానికి భక్తులు బారులు దీరారు. స్వామివారికి జరిగే నిత్యకళ్యాణం అన్నదాన సత్రం పై అంతస్తులో నిర్వహిస్తున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## వృద్ధురాలి అనుమానస్పద మృతి

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ఓ ఇంట్లో వృద్ధురాలు అనుమానాస్పద మృతి కలకలం సృష్టిస్తుంది. ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు.
హుజూరాబాద్ ప్రతాపవాడకాలనీలో నివాసం ఉండే వృద్ధురాలు పంపిరి పద్మ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. వృద్ధురాలు భర్త ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం చేసి పదవి విరమణ పొంది మృతి చెందారు. మృతురాలికి ఒక కుమారుడు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు ముగ్గురు కూతుళ్ల వివాహం కాగా కొడుకు వేరేచోట ఉంటూ అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడని స్థానికులు తెలిపారు. అద్దె ఇంట్లో ఒంటరిగా ఉండే వృద్ధురాలు ఎప్పుడు ఎలాచనిపోయిందో తెలియదు, కానీ ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.




# సీతాఫలం తింటే కేన్సర్ రానీయదు.. ఇంకా ఎన్నో పోషకాలున్నాయి..!

**సీతాఫలం సీజన్ మొదలైంది.ఇప్పటికే మార్కెట్లో సీతాఫలాలు అందుబాటులోకి వచ్చేశాయి. మనిషి శరీరానికి అవసరమైన కీలక పోషకాలన్నీ ఈ పండులో ఉంటాయి. మరి అవేంటో తెలుసుకోండి.**



రోజుకో యాపిల్ తింటే డాక్టర్? కు వ్యాధులకు దూరంగా ఉండొచ్చనేఅందరికీ తెలిసిందే. అలాగే సీతాఫలం కూడా రోజుకొకటి చొప్పున తింటే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. కానీ అన్ని రోజులూ. ఈ పండు దొరకదు. కేవలం శీతాకాలంలో మాత్రమే సీతాఫలం దొరుకుతుంది. మిగిలిన పండ్లతో పోలిస్తే సీతాఫలంలో క్యాలరీలు ఎక్కువ. సీతాఫలంలో ఉండే మెగ్నీషియం



గుండెనొప్పి, పక్షవాతం, ఒత్తిడి లాంటివి దరిచేరనివ్వదు. కీళ్లనొప్పుల సమస్యలు కూడా తగ్గుతాయి. కడుపులో, నోటిలో అల్సర్లను కూడా తగ్గించొచ్చు.

పోషకాల నిలయంసీతాఫలంలో పోషకాలు పుష్కలం. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్-సి యాంటి ఆక్సిడెంట్లు సీతాఫలంలో ఎక్కువగా ఉంటాయి. అంతేకాదు, సీతాఫలంలో ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం, సమృద్ధిగా ఉంటాయి. జీర్ణ ప్రక్రియను మెరుగుపర్చే పీచు, విటమిన్ -బి6, పొటాషియం కూడా సీతాఫలంలో ఎక్కువ.

సీతాఫలంలో విటమిన్- ఏ అధిక మోతాదులో ఉండడం వల్ల దృష్టి లోపాలు దరిచేరవు. బరువు పెరగాలనుకునే వాళ్లకి సీతాఫలం బెస్ట్ ఆప్షన్ అంతేకాదు సీతాఫలంలో ఉండే ఫినాలిక్ పదార్థాలు యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతాయి

**ఆకులతో డికాక్షన్**

సీతాఫలాలతో పాటు చెట్టు ఆకులు, బెరడు వివిధ రకాల జబ్బుల ట్రీట్ మెంట్ లో ఉపయోగపడతాయి. ఈ చెట్టు ఆకులతో డికాక్షన్ ను చేసుకొని తాగితే జీర్ణాశయంలో సమస్యలు తొలగిపోతాయి. అలాగే ఈ చెట్టు ఆకుల నుంచి తీసిన కషాయాన్ని ప్రతిరోజూ తీసుకుంటే డయేరియా, జలుబు, మధుమేహం తగ్గుతాయి.

ఇంకొన్ని లాభాలు

**తిన్న వెంటనే శక్తినిచ్చే సీతాఫలం కండరాలకు బలాన్నిస్తుంది.**

కేన్సర్ కణాలతో పోరాడే లక్షణం వీటికుంది. లివర్ కేన్సర్, మెదడులో ట్యూమర్స్, బ్రెస్ట్ కేన్సర్ రాకుండా చేసే గుణం సీతాఫలానికి ఉంది. ఈ పండ్లలో విటమిన్ -బి అధికంగా ఉంటుంది.

ఒత్తిడి, డిప్రెషన్ రాకుండా చేయటంతో పాటు మెదడు చురుగ్గా ఉంచేందుకు ఉపయోగపడుతుంది..

సీతాఫలం పంటి నొప్పిని నివారిస్తుంది. గర్భిణీలు సీతాఫలం తింటే వాంతులు, వికారం తగ్గుతాయి

ఐరన్ అధికంగా ఉండే సీతాఫలాలు తినటం వల్ల అనీమియా వ్యాధి రాదు. గుండెకు మంచిది, డయాబెటిస్ దరి చేరనివ్వదు. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చర్మం,వెంట్రుకల ఆరోగ్యానికి సీతాఫలాలు చక్కగా ఉపయోగపడతాయి. చర్మ సమస్యల్ని నివారించే లక్షణం కూడా వీటికి ఉంది.

**వీళ్లు తినకూడదు**

అస్తమా. ..మధుమేహం ఉన్నవారు సీతాఫలం ఉనకూడదు. బాగా పండిన పండును తింటే అందులో గ్లూకోజ్ శాతం ఎక్కువగా ఉండడం వలన షుగర్ పేషెంట్లకు హాని కలుగుతుంది.

మూత్రపిండాలు, కాలేయ వ్యాధితో బాధపడేవాళ్లు కూడా సీతాఫలానికి దూరంగా ఉండాలి.

# 2026లో మెగాస్టార్ హ్యాట్రిక్... కాస్కోండి నా సామిరంగా..!





పదేళ్ల గ్యాప్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి రీ ఎంట్రీ ఇచ్చి గ్యాప్ లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నారు. రీ ఎంట్రీ తర్వాత ఖైదీ నెంబర్ 150 సూపర్ హిట్. ఆ తర్వాత ఆచార్య డిజాస్టర్, గాడ్ ఫాదర్ అంచనాలు అందుకోలేదు. వాల్తేరు వీరయ్య హిట్ అయితే భోళా శంకర్ బాగా నిరాశ పరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు యేడాది పాటు చిరును వెండి తెరమీద చూడలేదు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ యేడాదే థియేటర్లలోకి రావాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ ఉన్న సినిమా కావడంతో పాటు కొన్ని రీ షూట్లు చేయాల్సి రావడం ఇవన్నీ కలిసి ఈ సినిమా నత్తనడకకు కారణమయ్యాయి. దీంతో విశ్వంభర 2026 సమ్మర్‌కు వెళ్లిపోయింది. చిరు కూడా ఒకానొక టైంలో విశ్వంభర విషయంలో ఏమంత ఆసక్తి చూపించలేదు.మధ్యలో అనిల్ రావిపూడి సినిమా సెట్ కావడంతో చిరు ఆసక్తి అంతా ఈ సినిమా మీదే ఉండిపోయింది. అలా మన శంకరవర ప్రసాద్ గారు వచ్చే సంక్రాంతికి శరవేగంగా ముస్తాబు అవుతోంది. ఈ క్రమంలోనే 2026లోనే చిరు మూడు సినిమాలతో హ్యాట్రిక్ కొట్టనున్నారు. ముందుగా సంక్రాంతికి మన శంకరవర ప్రసాద్ గారు వస్తుంది. సమ్మర్‌లో విశ్వంభర రిలీజ్‌కు రెడీ అవుతోంది. విశ్వంభర షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయ్యింది. చిన్న ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేసి సమ్మర్‌కు రిలీజ్ చేస్తున్నారు. బింబిసారతో మెప్పించిన మల్లిడి వశిష్ట్ రెడ్డి ఈ సినిమా దర్శకుడు.ఈ రెండు సినిమాలు కాకుండా చిరు నుంచి వచ్చే యేడాదే ముచ్చటగా మూడో సినిమా కూడా వస్తోంది. చిరు – బాబి కాంబినేషన్‌లో తెరకెక్కే సినిమాను కూడా దసరాకు రిలీజ్ అనుకుంటున్నారు. ఆల్రెడీ వాల్తేరు వీరయ్య సూపర్ హిట్ అయ్యాక.. వీరి కాంబోలో వస్తోన్న సినిమా కావడంతో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సినిమాను చకచకా పూర్తి చేసి అయితే దసరా లేకపోతే దీపావళికి రిలీజ్ చేయాలన్నది మేకర్స్ ప్లాన్. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేయబోతున్నాడు చిరు. ఇక మెగా ఫ్యాన్స్‌ను వచ్చే యేడాది ఈ వరుస పండగలతో అస్సలు ఆపలేం కదా..! మరో ఇంట్రస్టింగ్ ఏంటంటే చిరు – దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమా కూడా 2026లోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.



# శోభిత ముంబైలో ఉంటే అలా వైజాగ్‌లో ఉంటే ఇలా





శోభిత తెలుగు మాట్లాడే విధానం, తెలుగు భాషలో పరిపూర్ణత తనను ఆశ్చర్యపరుస్తాయని అన్నారు అక్కినేని నాగచైతన్య. ఈ అచ్చ తెలుగమ్మాయి నిజానికి అక్కినేని ఇంట కోడలుగా అడుగుపెట్టినప్పటి నుంచి అక్కడ సంతోషం వెల్లివిరిసింది. నాగార్జున– అమల దంపతులు తమ కోడలు పిల్లపై ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. నాగచైతన్య ఎప్పుడూ శోభితను ఆటపట్టిస్తూ సరదాగా గడిపేస్తాడు. ఇదంతా చూస్తుండగానే మొదటి వివాహ వార్షికోత్సవానికి సమయమాసన్నమవుతోంది. 4డిసెంబర్ డేట్ లాక్ అయింది.

ఈ శుభ సందర్భాన శోభితలోని తెలుగు భాషా పరిజ్ఞానాన్ని నాగచైతన్య విపరీతంగా పొగిడేస్తున్నాడు. స్పష్టంగా పరిపూర్ణంగా తెలుగు మాట్లాడుతుందని తన భార్యకు కితాబిచ్చేసాడు చైతూ. తనకు కూడా తెలుగు నేర్పిస్తుందని కూడా అన్నాడు. శోభిత మాట్లాడే స్పష్టమైన తెలుగు నన్ను ఆశ్చర్యపరుస్తుందని చైతన్య గతంలో పలుమార్లు అన్నారు. శోభిత మోడ్రన్ అమ్మాయి.. అదే సమయంలో సాంప్రదాయాలు విలువలను బ్యాలెన్స్ చేస్తుందని అన్నాడు. ముంబైలో ఉన్నంత సేపు సిటీ గాళ్.. వైజాగ్ లో ఉంటే తన మూలాలను వదులుకోదు! అని కాంప్లిమెంట్ ఇచ్చాడు చై. ఇక తెలుగు భాషతో తన అనుబంధం గురించి శోభిత స్వయంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ముంబైలో చాలా ఏళ్లు గడిపాక నా తల్లిదండ్రులతో తప్ప ఇంకెవరితోను తెలుగు మాట్లాడటం మర్చిపోయాను. చైతన్యతో తెలుగులో మాట్లాడుతుంటే సొంత ఇంట్లో ఉన్న భావన కలుగుతుందని శోభిత అన్నారు. ఇలా ఉండటం అత్యంత సంతోషకరమైన భావోద్వేగ క్షణం అని కూడా శోభిత ఆనందం వ్యక్తం చేసారు. తెలుగు తనను ఎమోషనల్ గా టచ్ చేసే సహజమైన భాష.. సంతోషం, వ్యామోహం లేదా కలతకు గురైన సందర్భాలలో కచ్చితంగా తెలుగులోనే నా భావోద్వేగం బయటకు వస్తుందని కూడా శోభిత అన్నారు.

ప్రస్తుతం నాగచైతన్య తండేల్ తర్వాత తదుపరి చిత్రం %చీజ%24 లో నటిస్తున్నాడు. విరూపాక్ష ఫేమ్ కార్తీక్ వర్మ దండు ఈ ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ చిత్రం పౌరాణిక థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోందని, ఇందులో చైతన్య నిధి వేటగాడి పాత్రను పోషిస్తున్నాడని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫస్ట్ లుక్ పోస్టర్లు, తెరవెనుక విజువల్స్ ఇప్పటికే ఆకట్టుకున్నాయి. చైతూ ఈ చిత్రంలో పూర్తిగా కొత్త అవతారంలో కనిపిస్తాడు. అతడి కెరీర్ లోనే బిగ్గెస్ట్ బడ్జెట్ చిత్రాలలో ఇది ఒకటి. సుకుమార్ ఈ సినిమాకు కథను అందించారు. బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్, బాపినీడు తదితరులు నిర్మిస్తున్నారు.